వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

● యూబీఐ జీఎం రజిబ్ లోచన్ పట్నాయక్

మాట్లాడుతున్న యూబీఐ జీఎం రజిబ్ లోచన్ పట్నాయక్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 4: విని యోగదారులకు మరింత పారదర్శక మైన మెరు గైన సేవలు అందించడమే తమ లక్ష్యమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం రజిబ్ లోచన్ పట్నాయక్ అన్నారు. ఏను గొండలోని ఓం కన్వెన్షన్‌లో యూబీఐ రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎస్ఎంఈ ఔట్‌రీచ్ క్యాంప్ నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం హాజరై మాట్లాడారు. వికసిత్ భారత్ దార్శనికతను సహకరించేందుకు మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఈలు) సాధికారత లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ మెగా శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ ఔట్‌రీచ్ క్యాంప్‌లో ఆర్థిక పరిష్కారాలు ప్రధాన వేదికగా నిలిచాయని, విని యోగదారులు, కస్టమర్లకు అనుగుణంగా కొత్త బ్యాంకింగ్ పథకాలను వివరించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం డీపీసీ ప్రతాప్, రీజినల్ హెడ్ సత్య నారాయణ, డిప్యూటీ రీజినల్ హెడ్స్ మురళీకృష్ణ, శ్రీనివాస్ మూర్తి పథకాలను ప్రోత్సహించడంతో ఆర్థిక వృద్ధిని పెంపొందించడం వంటి అంశాలపై వివరించారు. యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజరు అల్లాహ్ భక్ష్ ఎంఎస్ఎంఈ ప్రొడక్ట్స్‌పై వివరించారు. బ్యాంకు కస్టమర్లకు శాంక్షన్ లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
● మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చౌదర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మహ్మదా బాద్, మార్చి 4: గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గాధిర్యాల్‌లో నవోదయ విద్యాలయం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎర్కిచెను వు తండా, బోయ గుడి సెలు, జగ్యానాయక్ తండా, నంచర్ల, మంగంపేట్, అన్నారెడ్డిపల్లి, షేక్‌పల్లి, మంగంపేట్‌లో సీసీరోడ్ల నిర్మా ణానికి శంకుస్థాపనలు చేశారు. చౌదర్‌పల్లిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, చిన్నాయిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు నారాయణ, శాంతి, విష్ణువర్ధన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

● కలెక్టర్ విజయేందిరబోయి

కౌకుంట్లలో ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మార్చి 4: అధికారుల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను ఎప్ప టికప్పుడు పరి ష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కౌకుంట్ల ఎంపీడీవో కార్యాల యాన్ని కలెక్టర్ పరి శీలించారు. కార్యాల యానికి కావాల్సిన వసతులు, సిబ్బంది కొరత గురించి తెలుసుకుని, రికార్డులు పరి శీలించారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల వివరాలు అడిగి పీహె చ్‌కి ఎంత భూమిని కేటాయించారని తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీ హెచ్ఎస్‌ను తనిఖీ చేశారు. క్రీడాస్థలం, తరగతి గదులు సరిపడా ఉన్నాయా అని ఉపా ధ్యా యులను అడిగారు. తరగతి గదిలోని విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి పాఠాలను బోధించారు. పాఠశాలకు హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాల ఆవరణంతా పరి శుభ్రంగా ఉండేలా చూడాలని, అవసరమైతే జీపీ కార్మికులతో శుభ్రం చేయించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదని, అలాగే మెనూ ప్రకారం అల్పాహారం అందించడంలేదని ఉపా ధ్యా యులను ఘాటుగా ప్రశ్నించి, ఇలాగే ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రెహమాన్, ఎంపీడీవో శివప్రసాద్, కార్యదర్శులు, ఉపా ధ్యా యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో ఏఐ పైలట్ ప్రాజెక్టు పరిశీలన

కృష్ణ, మార్చి 4: మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలలో అమల వుతున్న ఏఐ పైలట్ ప్రాజెక్ట్ తదితర అంశాలను కాంప్లెక్స్ హెచ్ఎం గణేశ్‌సింగ్ స్థానిక పాఠశాల హెచ్ఎం దండు శేఖర్‌తో కలిసి మంగళవారం పరి శీలించారు. ఈ సందర్భంగా 40రో జుల ప్రణా ళిక అమలు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన రికార్డులు, ఉపాధ్యాయ హాజరు, తరగతి బోధన అంశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ By mistake I recorded my wrong name **SHAHANA YASMIN** in my daughter Humera Sultana's school (Sri Sai Public School, Sanga Reddy Dist.). And the same was written in her ICSE 10th class pass certificates. My correct name is **SHAHANA YASMEEN.** Hence this declaration.
NT-MBNR

CHANGE OF NAME
★ By mistake I recorded my wrong name **SHAHANA YASMIN** in my son M.A.Haseeb's school (Sri Sai Public School, Sanga Reddy Dist.). And the same was written in his ICSE 10th class pass certificates. My correct name is **SHAHANA YASMEEN.** Hence this declaration.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

● 36 కేంద్రాలు.. 20,869విద్యార్థులు
● ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్/జడ్చర్ల టౌన్/మహ్మదాబాద్, మార్చి 4: ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మొత్తం 36 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ప్రకటించారు. మహబూ బ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 20,869 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూఆర్ కోడ్‌లను సైతం ముద్రించినట్లు తెలిపారు. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వై లెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్‌లను సైతం ఏర్పాటు చేసినట్లు డీఐఈవో కౌసర్ జహాన్ వెల్లడించారు.

జిల్లావ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 8,916, ఒకే షనల్ 2,006 మొత్తం 10,922 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం జనరల్ 8,269, ఒకేషనల్ 1,721 మొత్తం 9,947 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 5, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈనెల 6న ప్రారంభమవనున్నాయి. పరీక్షల పర్యవేక్షణకు కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా పరీక్షల కమిటీతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు-2, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు-6, పేపర్ స్టోరేజ్ కేంద్రాలు 11 ఏర్పాటు చేశారు. 36మంది చీఫ్ సూపరింటెం డెంట్లు, 36మంది డిపార్టుమెంటల్ అధికారులు, అదనపు సీఎస్‌లు 16మంది, 620 మంది ఇన్విజి లేటర్లను నియమించారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి కేంద్రంలోనూ మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు చేప ట్టారు.

కేంద్రాలు ఎక్కడంటే..

జిల్లావ్యాప్తంగా మొత్తం 36 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మహబూ బ్‌నగర్ పట్టణంలో మొత్తం 21 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. జడ్చర్లలో 5, దేవరకద్రలో 2, మిడ్జిల్, బాలానగర్, భూత్పూరు, అడ్డాకుల, కోయిల కొండ, యన్మన్‌గండ్ల, మహమ్మదాబాద్, నంచర్లలో ఒకటి చొప్పున కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం 9240205555ను సద్విని యోగం చేసుకోవాలని, విద్యార్థుల హాల్ టికెట్లపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం తప్పనిసరి కాదన్నారు.

నిఘా నేత్రాల పర్యవేక్షణలో..

ప్రశ్నాపత్రాల పంపిణీ నుంచి మొదలు కొని విద్యార్థుల నుంచి సమా ధాన పత్రాలు తీసుకునే వరకు ప్రతి అంకమూ సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ఉంటుంద, నిఘా నేత్రాల ద్వారా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చనున్నారు. విద్యార్థులు చివరి నిమిషంలో వచ్చినా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. గంట ముందు నుంచి పరీక్ష కేంద్రాలు తెరిచే ఉంటాయని ఇంటర్ విద్యాధికారులు తెలిపారు.

పేట జిల్లాలో 16 కేంద్రాల్లో..

నారాయణపేట రూరల్, మార్చి 4: పేట జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వ హించేం దుకు మొత్తం 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఐఈవో సుదర్శన్‌రావు తెలిపారు. పేటలో 4, మక్తల్‌లో 3, కోస్గిలో 2, ధన్వాడలో 2, మద్దూర్, దామరగిద్ద, ఊట్కూర్, మరికల్, మాగ నూర్‌లో ఒక్కో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. మొత్తం 8,791 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 16 మంది సీఎస్‌లు, 16మంది డీవోలు, ముగ్గురు కస్టోడియన్‌లు, నలుగురు అదనపు సీఎస్‌లు, 450 మంది ఇన్విజి లేటర్లను నియ మించారు. ఒక ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఐఈవో కౌసర్ జహాన్

కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

నారాయణ పేట, మార్చి 4: ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసు కోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్ష కేంద్రాల్లో 8,791 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేయాలన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

● నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, మార్చి 4: ప్రభుత్వ నిబం ధనల మేరకు ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ ఫీజు రాయితీపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. 2020లో దరఖాస్తు చేసుకున్న వారికి మార్కెట్ వాల్యూ ప్రకారం ఫీజు ఉంటుందని, ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసు కోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్, టీపీవో సమన్వయం చేసుకుంటూ దర ఖాస్తుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్‌ను పరిశీలించారు. సదస్సులో టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, టౌన్ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

స్థలాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

మద్దూర్(కొత్తపల్లి), మార్చి 4: కొత్తపల్లి, గుండుమాల్ మండల కేంద్రాల్లో నిర్మించే కాంప్లెక్స్ భవనాలకు సంబంధించిన స్థలాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అధికారులను ఆదేశించారు. గుండుమాల్‌లోని పీఏ చర్ రెండెకరాల స్థలంలో, కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలో వేయి గజాల స్థలంలో మండల కాంప్లెక్స్ నిర్మా ణానికి మంగ ళవారం అధికారి వెంక టరెడ్డితో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.8.80 కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. గుండుమాల్ నిర్మాణ స్థలంలో గుండురా యిని తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గుండుమాల్, కొత్తపల్లి తాసీల్దార్లు జయప్రకాశ్, భాస్కర్ పాల్గొన్నారు.

గుండుమాల్‌లో మండల కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

భక్తులకు ఇబ్బ ందులు లేకుండా చూడాలి

తిమ్మారెడ్డిపల్లిలో వచ్చేనెలలో నిర్వహించే బావోజీ ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సిక్తాపట్నా యక్, కాడా అధికారి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. భక్తులకు మంచినీటి వసతి, మరు గుదొడ్ల ఏర్పాట్లపై సమీక్షించారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు

జడ్చర్లటౌన్, మార్చి 4: భార్యతో గొడవపడి మానస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లిన ఓ వ్యక్తి ప్రాణాలను జడ్చర్ల పోలీసులు కాపాడిన ఘటన మంగళవారం వెలు గుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. జడ్చర్ల మండలంలోని చర్లపల్లికి చెందిన మహేశ్ కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుం టానని భార్యకు ఫోన్ చేసి ఇంటి నుంచి వెళ్లాడు. భార్య హైదరా బాద్‌లో నివాస ముంటున్న తన ఆడబిడ్డకు ఫోన్ చేసి విషయాన్ని తెలుపగా.. ఆమె వెంటనే 100 డయల్ చేసి సమాచారం ఇచ్చింది. 100 డయల్‌కు వచ్చిన సమాచారంతో జడ్చర్ల పోలీసులు అప్రమత్తమై మహేశ్ ఫోన్ లోకే షన్‌ను తెలుసుకుని అతని ఆచూ కీని గుర్తించారు. ఆ తర్వాత అక్కడికి చేరు కొని మహేశ్ వద్ద నున్న పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తీసు కొచ్చారు. కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ చేసి పంపించారు. సత్వరమే పోలీసులు అప్రమత్తమై మహేశ్ ప్రాణాలు కాపాడడంపై స్థానికులు అభినందిస్తున్నారు.

విద్యార్థులకు పురుగుల అన్నమే దిక్కు..

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నారాయణపేట రూరల్, మార్చి 4: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నమే దిక్కని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్ సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుంటే పురు గులు రావడంతో విద్యార్థులు ఎవరూ కూడా భోజనం చేయకపోవడంతో, సమాచారం తెలుసుకున్న పీడీఎస్‌యూ నాయకులు అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.. విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెట్టడంతో నిర్వాహకులకు చాలాసార్లు చెప్పిన మెనూ కూడా పాటిం చని పరిస్థితి ఉందన్నారు. ఈరోజు కూడా మధ్యాహ్న భోజనంలో పురు గులు రావడంతో విద్యార్థులు అదేభోజనం తినాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారి డీఈఓ, జిల్లా వంట ఏజెన్సీ యాదయ్య అక్కడికి చేరు కొని వంట నిర్వాహకులకు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, మెనూ పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి సంఘటనలను పునరావృత్తం కాకుండా చూస్తామని వారు హామీచ్చినట్లు చెప్పారు. కార్య క్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్య క్షుడు గౌస్, వెంకటేశ్, సాగర్, విష్ణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పీఎస్‌లో హియరింగ్ క్యాంప్

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 4: ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మంగళవారం జిల్లా జనరల్ దవాఖాన సూపరిం టెండెంట్ సంప త్‌కుమార్ ఆధ్వర్యంలో ఈఎన్‌టీ వైద్య బృందం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో వినికిడి శిబిరం నిర్వహించారు. శిబిరంలో 40మంది పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ముగ్గురిని జనరల్ దవాఖానకు రెఫర్ చేశారు. కార్యక్రమాల్లో అసోసియేట్ ప్రొఫెసర్ మహేశ్వర్‌రెడ్డి, సీఐ భగవం తరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్‌నాయక్, ఆడి యాలజిస్టు సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలి

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 4: రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్ కోరారు. మంగ ళవారం డీటీడీవో ఛత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ స్టడీ సర్కిల్స్ 22, ఎస్సీ స్టడీ సర్కిల్స్ 12 ఉండగా ఎస్టీ స్టడీ సర్కిల్ ఒక్కటి మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్య క్షుడు గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు విడ్డూరం

నారాయణపేట టౌన్, మార్చి 4: హైదరాబా ద్‌లోని ప్రజాదర్బార్‌లో (ప్ర జావాణి) విన తిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు వెంకట్రా మిరెడ్డి, కార్యదర్శి బాల్‌రాం అన్నారు. మంగళవారం జిల్లాలో అంగన్‌వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెర తీస్తుందన్నారు. మద్దూర్, మరికల్, మక్తల్, ధన్వాడ తదితర మండలాల్లో అరెస్టు చేసిన అంగన్‌వాడీలను భేషర తుగా విడుదల చేయాలన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

మహ బూబ్‌నగర్ అర్బన్, మార్చి 4: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ డైరెక్టర్‌ను కలవాడానికి ప్రభుత్వ అనుమ తితోనే వెళ్తుండగా.. సంబంధంలేని టీచర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ తగ్గించి అంగన్‌వాడీలను స్వచ్ఛంద సంస్థకు ఇవ్వాలని చూస్తోందని విమర్శించారు. బకాయి పడిన తొమ్మిది నెలలు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అధ్యాపకుడికి డాక్టరేట్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 4: జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ అసి స్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజేశ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల చైర్మన్ కేఎస్.రవికుమార్ తెలిపారు. డీఎల్ఆర్ఎల్ సైంటిస్టు డా.వై.రవికుమార్ పర్యవేక్షణలో ఇమేజ్ ప్రాసెసిం గ్‌లో మెడికల్ ఇమేజెస్‌పై చేసిన పరిశో ధనల ఫలితంగా డాక్టరేట్ వరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్‌ను ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపక బృందం అభినందించారు.

న్యాయ అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 4: మహి ళలు పని చేసే ప్రదేశంలో లైంగిక వేధిం పులు, నియంత్రణ తదితర అంశాలపై మంగళవారం మహబూ బ్‌నగర్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా హాజరై మహిళా చట్టాలు, హక్కులు, రక్షణ, వేధింపుల నియంత్రణ, తదితర అంశాలపై వివరించారు. ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సివిల్స్‌కు శిక్షణ

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 4: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సివిల్స్ శిక్షణ అందించేం దుకు 21సెం చరీ ఐఏఎస్ అకాడమీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగ ళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అంతకు ముందు 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ వ్యవస్థాపకుడు కృష్ణప్రదీప్, సీనియర్ మెంటర్ భవానీ శంకర్ తదితరులతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఆఫ్‌లైన్లో ఐదేండ్లపాటు సివిల్స్ కోచింగ్ ఇవ్వడానికి ఇరువురి మధ్య ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, కిశోర్‌కుమార్, అనిత, మద్దిలేటి పాల్గొన్నారు.

క్రీడామైదానానికి స్థల సేకరణ

మిడ్జిల్, మార్చి 4: మండల క్రీడా కారులకు మైదానం ఏర్పాటు చేస్తామని తాసీల్దార్ రాజు అన్నారు. మంగ ళవారం మండల అధికారులతో కలసి రెయిన్‌బో వెంచర్ నిర్వాహకులతో రెయిన్‌బో వెంచర్‌లో సర్వే నిర్వహించి జీపీకి రావాల్సిన 10శాతం భూమిలో 2.30 ఎకరాల స్థలం క్రికెట్ మైదానానికి ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే సహకారంతో మినీ క్రీడాప్రాంగ ణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, ఎస్సై శివనా గేశ్వర్, కార్యదర్శి సాయన్న, మాజీ జెడ్పీ టీసీ రబ్బానీ, సంపత్‌కుమార్, గౌస్, నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

బాలానగర్, మార్చి 4: పదో తరగతి పరీక్షలు రాయనున్న వెయ్యిమంది విద్యార్థులకు మంగళవారం గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు, గోనయో సంస్థ ఫౌండర్ ప్రశాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలతో పాటు, చెన్నం గులగడ్డతండా సమీపంలోని కేజీబీవీ తదితర పాఠశాలల్లో విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంఈవో శంకర్, ఆయా హెచ్ఎంలు, గోనయో సంస్థ సభ్యులు బాలరాజ్, రవీందర్, శ్రీధర్, ఆకాశ్, వినయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సమయానికి బస్సులు నడపాలి

నారాయణపేట రూరల్, మార్చి 4: నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేప థ్యంలో వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఆర్టీసీ అధికారులు సమయానికి బస్సులను నడపాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగ ళవారం పేట డిపోలోని సీఐ అలువేలుకు వినతిపత్రం అంద జేశారు. కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, సహాయ కార్యదర్శి వెంకటేశ్, నాయకులు సాగర్, మహిపాల్, రాజు, విష్ణు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవా బుపేట, మార్చి 4: బీఆర్ఎస్ 2025సంవత్సరానికి సంబంధించిన డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్య క్షుడు మాడెమోని నర్సింహులు, జిల్లా యువనాయకులు నాగిరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు అవిశ్రాంతంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రతాప్, గోపాల్ గౌడ్, తాహెర్, నర్సింహులు, ప్రకాశ్, రవీందర్, శ్రీశైలం, గిరి యాదవ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జాతీయ స్థాయి క్రీడల్లో సత్తాచాటిన క్రీడాకారులు

మక్తల్, మార్చి 4: జాతీయస్థాయి షూటింగ్‌బాల్ క్రీడల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించినట్లు జిల్లా అసోసియేషన్ అధ్య క్షుడు సత్య ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బి గోపాలం అన్నారు. మంగ ళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి2 వరకు నిర్వహించిన నాల్గవ సౌత్‌జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో జిల్లా నుంచి మక్తల్ నియోజకవర్గానికి చెందిన 12మంది బాల బాలికలు పాల్గొని రాష్ట్ర జట్టు తరపున క్రీడల్లో నైపుణ్యతను ప్రదర్శించినట్లు చెప్పారు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలలో అఖిల, నవ్యశ్రీ, కవిత, రాజేశ్, రఘు పథకాలు సాధించిన వారిలో ఉన్నారని పేర్కొన్నారు. భవి ష్యత్‌లో విద్యార్థులు మరిన్ని పథకాలు సాధించాలని వారు ఆకాక్షించారు. కార్య క్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

పాలి టెక్నిక్ కళాశాలలో సృజన టెక్‌ఫెస్ట్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 4: జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జిల్లా స్థాయి 'సృజన టెక్‌ఫెస్ట్-2025' నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ.. సివిల్, మెకానికల్, ఇంజినీరింగ్ విభాగంలో పాలిటెక్నిక్ విద్యార్థులు జయకేతనం ఎగరవేశారన్నారు. విజేతలకు సర్టి ఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ హెచ్‌వోడీ వీరాస్వామి, సివిల్ హెచ్‌వోడీ రాజేశ్వరి, వివిధ కళాశాలల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు సాధించిన విద్యార్థులతో విభాగాధిపతులు

కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగినులకు ఆటల పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 4: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ వద్ద మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉద్యో గులకు ఆటల పోటీలు నిర్వ హించారు. అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. లెమన్ స్పూన్, షాట్‌పుట్, స్లోవాక్, మ్యూజికల్ చైర్, బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉద్యో గులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 8న బహుమ తులు ప్రదానం ఉంటుందని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సమ్మెకు సిద్ధం కావాలి

పాల మూరు, మార్చి 4: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సమ్మెకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు గోపాల్ కార్మిక వర్గానికి పిలు పునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగ ళవారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాల్ హాజరై మాట్లాడారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి లేబర్ కోడ్ అమల్లోకి తేవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోందన్నారు. జిల్లా కార్యదర్శి కురుమూర్తి మాట్లాడుతూ.. షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు పరచాలన్నారు. సర్వే చేసి ప్రభుత్వంపై సమర శంఖం పూరించాలన్నారు. నవాబ్‌పేట మండలం గురుకుంట జీపీ వర్కర్ రంగమ్మకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మహమ్మదాబాద్ మండలం జీపీ వర్కర్ వెంకటయ్యకు రూ.2లక్షలు ఇవ్వాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్య క్షుడు దీప్లానాయక్, చంద్రకాంత్, వరదగాలన్న, రాములు, వేణుగోపాల్, వెంక టేశ్‌గౌడ్, పెంటయ్య, శివరాములు, వెంకటయ్య, వెంకటేశ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్